క్లుప్తంగా

జగనన్న భూరక్ష, భూ హక్కు సద్వినియోగం చేసుకోండి

పీలేరు : జగనన్న భూరక్ష, భూ హక్కు పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ధనుంజయులు అన్నారు. శుక్రవారం మండలంలోని అగ్రహారంలో ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామల్లో రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పారదర్శకంగా ప్రతి ఇంటిని సర్వే చేపట్టి హద్దులు నిర్ణయించాలని ఆదేశించారు. సర్వే అనంతరం శాశ్విత భూ రక్ష, భూ హక్కు పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ సుబ్రమణ్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

పెద్దతిప్పసముద్రం : మండల జేసీఎస్ కన్వీనర్ డ్రిప్ రమణ తండ్రి చిన్న రాజన్న (74) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి శుక్రవారం నివాళులు అర్పించి వారి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ మహమూద్, జెడ్పీటీసీ శివన్నతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

13న కేదారేశ్వరస్వామి వ్రతం

మదనపల్లె సిటీ : పవిత్రమైన కేదారేశ్వరస్వామి (నోముల పండుగ)ను ఈనెల 13న (సోమవారం) జరుపుకోవాలని స్థానిక శ్రీ యోగభోగేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వేశ్వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ కేదారేశ్వరస్వామి వ్రతాన్ని ఆదివారం జరుపుకోవాలి, సోమవారం జరుపుకోవాలని భక్తులు సందిగ్ధంతో ఉన్నారన్నారు. అయితే పంచాంగం ప్రకారం సోమవారం కేదారేశ్వరస్వామి వ్రతాన్ని జరుపుకోవాలని తెలిపారు.

దంపతులపై దాడి

కలికిరి : మండలంలోని గుండ్లూరు గ్రామంలో దంపతులపై దాడి ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్ఐ మధుసూదనాచారి తెలిపారు. పోలీసుల కథనం మేరకు.. కలికిరి పట్టణంలో నివాసం ఉంటున్న భువనేశ్వరి, అశోక్‌కుమార్ బుధవారం భువనేశ్వరి పుట్టినిల్లు కొర్లుమిట్టపల్లికి వెళ్లారు. గురువారం తిరిగి కలికిరికి బయల్దేదారు. ఈ క్రమంలో భువనేశ్వరి అన్న గురునాథపై పాత కక్షలు కలిగిన అదే గ్రామానికి చెందిన కె.వినోద్ కుమార్ వీరికి ఎదురుగా వచ్చి తనకు వ్యతిరేకంగా ఇక్కడికి వచ్చారా అంటూ అశోక్ కుమార్‌పై దాడికి దిగాడు. అడ్డుకోబోయిన భువనేశ్వరిని కొట్టాడు. దాడిలో అశోక్‌కుమార్‌కు రక్తగాయాలయ్యాయి. గాయపడిన వారిని కలికిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శుక్రవారం సాయంత్రం బాధితులు దాడి ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పంట సాగు నమోదు రసీదులు తీసుకోండి

వాల్మీకిపురం : మండలంలోని రైతులు తమ పంటల వివరాలు, రైతుల వివరాలను పొందుపరిచిన రసీదులను సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో తీసుకోవాలని వ్యవసాయశాఖ ఏవో హేమలత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని రైతు భరోసా కేంద్రాల సిబ్బంది ద్వారా ఖరీఫ్ 2023 ఏడాదికి పంట నమోదు చేయడం జరిగిందన్నారు. నమోదు చేసిన వివరాలను రసీదుల రూపంలో అన్ని రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచామని, సంబంధిత రైతులు ఆయా రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి తీసుకోవాలని ఆమె సూచించారు.

నిబంధనలు తప్పక పాటించాలి

మదనపల్లె : దీపావళి పండుగ సందర్భంగా టపాసులు విక్రయించే దుకాణదారులు ప్రతి దుకాణం మధ్య దుకాణానికి మూడుమీటర్ల దూరం నిబంధన తప్పనిసరిగా పాటించాలని మదనపల్లె ఫైర్ ఆఫీసర్ శివయ్య తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మిషన్ కాంపౌండ్, టిప్పుసుల్తాన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేస్తున్న టపాకాయల దుకాణాలను ఆయన పరిశీలించారు. బాణాసంచా విక్రేతలకు భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. దుకాణాల వద్ద పటాసులు కొనేందుకు వచ్చేవారికి, పటాసులకు మధ్య గ్యాప్ ఉండేలా బారికేడ్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి షాపు జీఐ రేకుల షెడ్‌తో ఉండాలని, ప్రతి షాపు వద్ద ఫైర్ ఎక్స్‌టిన్షనల్ (అగ్నిమాపక పరికరాలు), 200 లీటర్ల నీటిసామర్థ్యం కలిగిన రెండు డ్రమ్ములు, ఇసుక బకెట్లు ఉంచాలన్నారు. మదనపల్లె అగ్నిమాపక కేంద్రం పరిధిలో టపాసుల విక్రయాలకు మొత్తం 42 దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో మిషన్ కాంపౌండ్ నందు 22 దుకాణాలు, టిప్పుసుల్తాన్‌గ్రౌండ్స్‌లో 8, సీటీఎంలో 2, రామసముద్రంలో 2, చెంబకూరులో 2, అంగళ్లులో 4 దుకాణాలకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. అన్ని దుకాణాలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. రాత్రివేళల్లో కాపలాదారులను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

దళితుల అభివృద్ధిపై బీజేపీకి చిత్తశుద్ధి లేదు

పీలేరు : దళితుల అభివృద్ధి పట్ల బీజేపీకి చిత్తశుద్ధి లేదని మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక మాలమహానాడు ఐక్యవేదిక కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పేరుతో బీజేపీ దళితులను మోసం చేస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయని, ఎక్కడా సీట్లు కేటాయింపులో దళితులకు ప్రాధాన్యత ఇవ్వలేదని మండిపడ్డారు. బీజేపీ దళితులను అంటరానివారిగానే చూస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, రెడ్డెమ్మ, సుబ్రమణ్యం, భానుప్రకాష్, నాగరాజు, ఊటుపల్లె వెంకటరమణ, రెడ్డెప్ప పాల్గొన్నారు.

• వెల్లివిరిసిన చైతన్యం

తంబళ్లపల్లె నియోజకవర్గంలోని పెద్దతిప్పసముద్రం, ములకలచెరువు మండలాల్లో శుక్రవారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల చైతన్యం వెల్లివిరిసింది. తమను గుర్తించి ఆర్థిక, సామాజికంగా ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వానికి మద్దతుగా వేలాదిగా జనం తరలిరలి వచ్చారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అమలైన సామాజిక సాధికారిత గురించి, వాటి ఫలాల గురించి బస్సుయాత్రలో నాయకులు వివరించారు. మంత్రులు మేరుగ నాగార్జున, ఉషశ్రీచరణ్, గుమ్మనూరు జయరాం, మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, హాఫీజ్‌ఖాన్, ఎమ్మెల్సీ కుంభా రవిలు యాత్రకు హాజరయ్యారు. పెద్దసంఖ్యలో వచ్చిన బడుగు, బలహీన వర్గాల ప్రజలు బస్సు ముందుటీ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. రోడ్డుకు ఇరువైపులా మహిళలు, ప్రజలు బారులుతీరి నిలబడి స్వాగతం పలికారు. బస్సుపై పూలవర్షం కురిపించారు. అభిమానంతో కేరింతలు కొడుతూ నృత్యాలు చేశారు.

– ములకలచెరువు


బస్సుయాత్రలో మంత్రులు, నాయకులు


గజమాలతో నాయకులకు స్వాగతం


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం


హారతి పళ్లెంతో మహిళలు


మహిళల కోలాహలం

జిల్లా ఫెన్సింగ్ బాలబాలికల జట్లు ఎంపిక

గుర్రంకొండ : మండల కేంద్రంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ఫెన్సింగ్ (కత్తిసాము) బాలబాలికల జట్లను ఎంపిక చేశారు. శుక్రవారం స్థానిక తెలుగు జెడ్పీహైస్కూల్లో జిల్లా స్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కత్తిసాము పోటీలు నిర్వహించారు. మొత్తం 65 మండలాల పరిధిలోని జెడ్పీహైస్కూళ్లకు చెందిన 90 మంది బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. పోటీలు మొత్తం మూడు విభాగాలలో(ఇప్పి, ఫాయల్, సబ్) నిర్వహించి ఆయా విభాగాల్లో వేర్వేరుగా బాలబాలికల జట్లను ఎంపిక చేశారు. ఇక్కడ ఎంపిక చేసిన జిల్లా ఫెన్సింగ్ బాలబాలికల జట్లు త్వరలో నంద్యాలలో జరగబోయే రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొంటాని పీడీ చింతల రమేష్ బాబు తెలిపారు. ఎంఈవో సుబ్రమణ్యం, పీడీలు రమేష్‌బాబు, పురుషోత్తం, భానుమూర్తి,, హరికృష్ణ.ఎం. యస్ హరికృష్ణ, కోచ్‌లు రవీంద్ర, కార్తిక్, హెడ్మాస్టర్ అహ్మద్‌బాషా, ఉపాధ్యాయులు త్రినాథ్‌రావ్, మదన్మోహన్, ఆంజినేయులు, అరుణకుమారి, ఉషారాణి పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు పట్టం కడదాం

- జగనన్నను గెలిపించుకుంటేనే రాష్ట్రానికి భవిష్యత్తు
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా


ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి బ్రోచర్స్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : ప్రజాసంక్షేమమే లక్ష్యంగా కుల, మత, రాజకీయాలకు అతీతంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తోందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని రామసముద్రం మండలం ఆర్.నడింపల్లె, మదనపల్లె మండలం కొత్తపల్లె-3 గ్రామసచివాలయాలు, మున్సిపల్ పరిధిలోని శాస్త్రివీధి, వైఎస్సార్ నగర్ సచివాలయాల పరిధిలో వై ఏపీ నీడ్స్ సీఎం జగన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా గ్రామ,వార్డు సచివాలయాల్లో సంక్షేమపథకాల వివరాలతో కూడిన బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయా ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాలుగన్నరేళ్ల పాలనలో మేనిఫెస్టోలో చెప్పిన హామీలను 98 శాతం నెరవేర్చిన సీఎం జగన్‌కు, ఎన్నికలు ముగిసిన వెంటనే మేనిఫెస్టోలను పార్టీ వెబ్‌సైట్ నుంచి తొలగించి, చిత్తుకాగితంలా విసిరేసిన చంద్రబాబుకు మధ్య విశ్వసనీయతకు, నమ్మకద్రోహానికి మధ్య ఉన్నంత తేడా ఉందన్నారు. జీఎస్‌డీపీ ర్యాంకింగ్స్ మొదలు వ్యవసాయ రంగం వరకు సాధించిన సుస్థిరాభివృద్ధిని ప్రజలకు వివరించడమే వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం అన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి సీఎం జగనన్నను ఆశీర్వదిస్తే అభివృద్ధిలో మేటిగా నిలబెడతారన్నారు. కొత్తపల్లె-3 గ్రామ సచివాలయ పరిధిలో 11,257 మంది లబ్ధిదారులకు రూ.36.77కోట్లు, మున్సిపాలిటీలోని శాస్త్రివీధి వార్డు సచివాలయ పరిధిలో 1,752 మంది లబ్ధిదారులకు రూ.7.35 కోట్లు, 2వవార్డు వైఎస్సార్ నగర్ సచివాలయ పరిధిలో 8,218 మంది లబ్ధిదారులకు రూ.31.77 కోట్లు, రామసముద్రం మండలం ఆర్.నడింపల్లె పంచాయతీలో రూ.29.52 కోట్లు వివిధ సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ, నాన్ డీబీటీ రూపంలో జమచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సీహెచ్.రామచంద్రారెడ్డి, ఎంపీపీ కుసుమకుమారి, వైఎస్సార్ సీపీ నాయకులు భాస్కర్‌గౌడ్, సింగిల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, గుండ్లూరురఫీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్లు దండుకరుణాకర్‌రెడ్డి, నందా, జేసీఎస్ కన్వీనర్ పోతబోలునాగరాజ, బావాజీ, మునిశేఖర్, హబీబ్, షమ్మ, ఎంపీటీసీలు కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ ప్రమీల, ఎంపీడీఓ భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

వాల్మీకిపురం : ఆంధ్రప్రదేశ్ జగనే ఎందుకు కావాలంటే ..పేదింటి బిడ్డలు ఉన్నతస్థాయి చదువులు చదివి అత్యున్నత స్థాయికి వెళ్లాలన్నా, పేదింట ఖరీదైన వైద్య సేవలు ఉచితంగా అందాలన్నా, వలంటీరు వ్యవస్థ ద్వారా ఇంటి గుమ్మంలోకి పింఛన్లు అందాలన్నా, అక్కచెల్లెమ్మలకు వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా అందాలన్నా, కుల మతాలకు అతీతంగా సంక్షేమం అందలన్నా ముఖ్యమంత్రిగా మళ్లీ జగనే రావాలని మండల పార్టీ అధ్యక్షుడు నీళ్లభాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని మంచూరులో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు రావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, ఈవోపీఆర్‌డీ పాండు, ఎంపీటీసీ రెడ్డెమ్మ, నాయకులు రాయుడు, ఆనంద, శంకర్ రెడ్డి, నాగరాజ, చిన్నా, రమేష్, ఆదిరెడ్డి, నరసింహులు, వెంకటస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ఇంటింటికీ తీసుకెళ్లాలి

పీలేరు రూరల్ : ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ పథకాల గూర్చి ఇంటింటికీ తెలియజేయాలని ఎంపీడీఓ డాక్టర్ మురళీమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బాలంవారిపల్లె వై ఏపీ నీడ్స్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు బి.డి. నారాయణ, సర్పంచ్ నాగమ్మ, ఎంపీటీసీ దామోదర్, పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప పాల్గొన్నారు.

జగనన్న పథకాలు ఆదర్శనీయం

కేవీపల్లె : ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శనీయంగా నిలిచాయని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ పాత్తప్ప సతీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తీతవగుంటపల్లెలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కారపాకుల భాస్కర్‌నాయుడు, సర్పంచ్‌లు వీరకుమార్, రాజన్న మాజీ సర్పంచ్ తిమ్మారెడ్డి, నాయకులు రాజన్న, వెంకటరమణనాయుడు, మల్లికార్జున, సూర్యనారాయణరెడ్డి, వెంకటరమణారెడ్డి, ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, కార్యదర్శి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

కలకడలో..

కలకడ : మండలంలోని దేవులపల్లె సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి, అందిన సంక్షేమపథకాల లబ్ధి, మంజూరైన యూనిట్లు, రైతులు, మహిళలు వంటి జాబితాను కోన సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకులు జల్లారాజగోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి, ఈఓపీఆర్‌డీ లతీఫ్‌ఖాన్, సచివాలయ కన్వీనర్ మోహన్‌రాజ్, దేవులపల్లె, రాతిగుంటపల్లె సచివాలయం పరిధిలోని కన్వీనర్‌లు, వైఎస్సార్‌సీపీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కలికిరి : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని గుండ్లూరు, అద్దవారిపల్లి గ్రామ పంచాయతీలలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంగయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ రెడ్డెప్ప, సర్పంచ్ గంగయ్య, నాయకులు ప్రదీప్‌రెడ్డి, రౌనక్‌బాషా, సాజితుల్లా, నాగరాజ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


కొత్తపల్లి గ్రామంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చింతల

కలకడ : అర్హత కలిగిన ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని నడిమిచెర్ల పంచాయతీ కొత్తపల్లి, నడిమిచెర్ల, మొటుకు, అడివిలోమాదిగపల్లె గ్రామాలల్లో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని వివరించారు. కొత్తపల్లెలో రెండు వీధులకు సిమెంట్‌రోడ్డు కోరగా వెంటనే ఎమ్మెల్యే నిధులతో అభివృద్ధిచేయడానికి అంచానలు సిద్ధం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ భూమిలో ప్రమాదకరంగా ఉన్న చింతచెట్టు తొలగించాలని కోరగా వెంటనే అనుమతి మంజూరుచే యాలని తహసీల్దార్ ప్రదీప్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, సర్పంచ్ నల్లమ్మ, నరసింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు క్రిష్టారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు వెంకట్రమణరెడ్డి, కలికిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు రవికుమార్ రెడ్డి, నల్లారి తిమ్మారెడ్డి, కన్వీనర్ కమలాకర్ రెడ్డి, కోన, నడిమికండ్రిగ సర్పంచ్‌లు జల్లా రాజగోపాల్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ మోహన్‌రాజ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు నాగమోహన్‌రెడ్డి, జివి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిక

తెలుగుదేశం పార్టీ నుంచి తన 10మంది అనుచరులతో మేస్త్రీ శివశంకర్ వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీలో చేరారు. శుక్రవారం స్థానిక నాయకులు జశ్వంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మేస్త్రీ శివశంకర్ తన అనుచరులతో కలసి పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పార్టీ కండువాలుకప్పి ఆహ్వానించారు.

ఉచిత మంచినీటిని సద్వినియోగం చేసుకోవాలి

గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పంచాయతీ నీటితో అభివృద్ధి చేసి అందిస్తున్న ఉచిత శుద్ధి నీటిని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కోరారు. నడిమిచెర్ల గ్రామంలో మరమ్మతులకు నోచుకోని నీటి శుద్ధి యంత్రాన్ని వినియోగంలోకి తెచ్చారు. ఆర్ఓ ప్లాంట్‌ను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

– ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. మండలంలోని సీటీఎం-1 పంచాయతీలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. సర్పంచ్ ఆనందపార్థసారధి ఆధ్వర్యంలో ఎంపీపీ రెడ్డెమ్మ, వెలుగు చంద్ర తదితరులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. స్థానిక సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మండల కన్వీనర్ దండుకరుణాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పోతబోలు నాగరాజ, సింగిల్‌విండో డైరెక్టర్ పొగాకువీరప్రతాప్, ఆర్‌బీకే చైర్మన్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర్ల సభ విజయవంతంపై ఓర్వలేకనే ఆరోపణలు

పీలేరు రూరల్ : మూడు రోజుల క్రితం పీలేరు పట్టణంలో నిర్వహించిన వడ్డెర్ల చైతన్యసభ విజయవంతం కావడంతో ఓర్వలేకనే టీడీపీ నాయకులు రామస్వామి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఏఎంసీ చైర్మన్ యల్లయ్య, వేర్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలోనే వడ్డెర్లకు సముచిత స్థానం కల్పించారని తెలిపారు. వడ్డెర్లు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా చైతన్యం చెందడానికి, వడ్డెర్ల సమస్యలు ఎంపీ, ఎమ్మెల్యేల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ధ్యేయంగా చైతన్య సభ నిర్వహించామన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాదని స్పష్టం చేశారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరికి గాయాలు

మదనపల్లె : ఆర్టీసీ బస్సు రెండు ద్విచక్రవాహనాలను ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడి స్థానిక ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్నారు. శుక్రవారం నిమ్మనపల్లె మండలం సామకోటవారిపల్లెకు చెందిన కె.ఓబుల్‌రెడ్డి కుమారుడు కె.చరణ్‌కుమార్‌రెడ్డి(21) తిరుపతి నుంచి ద్విచక్రవాహనంలో మదనపల్లెకు వస్తున్నాడు. అదే సమయంలో మదనపల్లె పట్టణం శేషప్పతోటకు చెందిన పీసీ రెడ్డప్ప (54) మరో ద్విచక్రవాహనంలో వస్తున్నాడు. ఇదే సమయంలో మదనపల్లె నుంచి తిరుపతికి బయలుదేరిన ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సు శానిటోరియం సమీపంలోని తురకపల్లె వద్ద ఎదురుగా వచ్చిన చరణ్‌కుమార్‌రెడ్డిని, బస్సు పక్కనే వెళుతున్న పీసీ రెడ్డప్ప ద్విచక్రవాహనాలను ఢీకొంది. ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

తెలుగు సూర్యుడు సీపీ బ్రౌన్ జయంతి

వాల్మీకిపురం : తెలుగు సూర్యుడు సీపీ బ్రౌన్ జయంతిని శుక్రవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని చింతపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో సీపీ బ్రౌన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో జెవీవీ జిల్లా అధ్యక్షులు ప్రభుచరణ్ , హెచ్ఎం రెడ్డెప్ప రెడ్డి, ఉపాధ్యాయులు సువర్ణాదేవి, మహబూబ్‌జాన్, రమాదేవి, యశోద, విద్యార్థులు పాల్గొన్నారు.

హరిత దీపావళితో కాలుష్య నివారణ

మదనపల్లె సిటీ : హరిత దీపావళితో కాలుష్య నివారణ సాధ్యమవుతుందని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పాఠశాలలో హరిత దీపావళి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా టపాకాయలు, పేలుడు పదార్థాల వలన జరిగే అనర్థాల గురించి వివరించారు. సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రమిదల ఆకారంలో విద్యార్థులను కూర్చోబెటివ్వ హరిత దీపావళి ఆవశ్యకతను వివరించారు.

కాలుష్య రహిత దీపావళి జరుపుకుందాం

పీలేరు : పర్యావరణానికి హాని కలుగకుండా కాలుష్య రహిత దీపావళి జరుపుకుందామని డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కోటపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిలచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రౌద్రముఖి లఘుచిత్రం ప్రారంభం

పీలేరు రూరల్ : ఎస్‌కే సురేష్ ప్రొడక్షన్స్ బ్యానరులో 'రౌద్రముఖి' లఘుచిత్రం షూటింగ్‌ను ప్రారంభించారు. శుక్రవారం స్థానిక కోటపల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌కే సురేష్ మాట్లాడుతూ మూడ నమ్మకాలు సమాజంపై ఎలాంటి దుష్పరిణామాలకు దారితీస్తాన్న ప్రధాన అంశంతో లఘుచిత్రం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ చిత్రం షూటింగ్ పీలేరు, తలకోన, దేవరకొండ ప్రాంతాల్లో జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో రచయిత ఆనంద్, డీవోపీ, దర్శకుడు సుహేల్, నటులు ఆల్‌దిబెస్ట్ ఖాదర్‌బాషా, మల్లి, బాబ్జాన్, రాజు, మహేష్, అమ్ములు, సాక్షి, నాజర్, ప్రభ, బాలనాటి ఆరాధ్య, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.